క్లుప్తంగా

అరవింద ఆస్పత్రి సేవలు పేదలకు వరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తిరుపతి కల్చరల్: ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి సేవలు నిరుపేదలకు ఒక వరమని రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం రాస్ సేవా నిలయంలో గురువారం ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదన్నారు. అరవింద కంటి ఆస్పత్రి యాజమాన్యం దేశవ్యాప్తంగా నిరుపేదలకు సేవలు అందిస్తోందన్నారు. తమ మహిళా పొదుపు సంఘాల ద్వారా పేదల్లో అవగాహన కల్పించి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపే విధంగా తమ సంస్థ 40 ఏళ్లుగా కృషి చేస్తోందని తెలిపారు. డాక్టర్ ప్రఫుల్ల గాయత్రి మాట్లాడుతూ కంటిలోని కటకం అద్దం లాంటిదని తెలిపారు. దాన్ని శుభ్రం చేయకపోతే ఎండిన కొబ్బరి ముక్కలా తయారవుతుందన్నారు. సాధారణంగా 50 ఏళ్లు పైబడిన వారు కంటి పరీక్ష చేసుకోవాలని సూచించారు. వైద్యుడి సలహాలు పాటించి ఆ సమస్యను నివారించుకోవచ్చని వివరించారు. అనంతరం ఉచిత పరీక్షలు చేసి శస్త్ర చికిత్స నిమిత్తం 50 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు, ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి పీఆర్వో వాసుదేవరెడ్డి, సిబ్బంది నాగేశ్వర్, వాణి, భార్గవి, వనజ, కరుణాకర్, బాలాజీ, నాగరాజు, సత్యనారాయణ, రామానుజులు, మునిరాజ పాల్గొన్నారు.

ఆదివారం వారపు సంత రద్దు

చంద్రగిరి: చంద్రగిరిలో ఆదివారం నిర్వహించే వారపు సంతను రద్దు చేస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ మహేశ్వరయ్య, సర్పంచ్ రూప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా నెలకొన్న శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నలుగురికి మించి ఎక్కడా జనం గుమికూడరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే సంతను రద్దు చేసినట్టు వెల్లడించారు. వ్యాపారులు, కొనుగోలుదారులు, ప్రజలు ఎవరూ కూడా వారపు సంతకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

నేడు తిరుపతి రూరల్ మండల సమావేశం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగే సమావేశానికి ఎంపీపీ వేముల యశోద అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి సమావేశం జరుగుతుందని, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు.

19న శ్రీకాళహస్తి మహత్యం గ్రంథావిష్కరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద శ్రీకాళహస్తి మహత్యం గ్రంథాన్ని ఆవిష్కరించనున్నట్లు సమితి గౌరవాధ్యక్షుడు సింగరాజు ప్రకాశం శాస్త్రి, అధ్యక్షుడు అట్ల పురుషోత్తంగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకయ్య తెలిపారు. అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన ధూర్జటి కవి ముని మనమడు లింగరాజు కవి విరచిత తాళపత్ర లిఖిత పెద్ద కాళహస్తి మహత్యం గ్రంథ ఆవిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. భాషాభిమానులు, కవులు, రచయితలు పెద్దసంఖ్యలో రావాలని కోరారు.

బయోత్పాతం!

పేదల పాలిట పెద్దాస్పత్రి.. రాయలసీమకే తలమానికం రుయా సొంతం. పర్యవేక్షణ లోపంతో ఆ కీర్తి మసకబారుతోంది. పట్టించుకునేవారు లేక ప్రతిష్ట దిగజారుతోంది. ముఖ్యంగా ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. అడుగడుగునా నిర్లక్ష్యం తాండవిస్తోంది. కాంట్రాక్టర్ సంస్థలు ఇస్తున్న మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం జోగుతోంది. ముఖ్యంగా బయోవ్యర్థాలు అత్యంత ప్రమాదకరంగా మారాయి. చికిత్స సంగతి దేవుడెరుగు.. బయో వ్యర్థాలతో మరిన్ని రోగాల బారిన పడతామేమో అని రోగులు ఆందోళన చెందుతున్నారు.

- రుయా ఆస్పత్రిలో ప్రమాదకరంగా మారిన బయో వ్యర్థాలు
- పారిశుద్ధ్య కార్మికుల పేరుతో ప్రభుత్వ సొమ్ము నిలువు దోపిడీ
- చెత్త నిర్వహణపై కన్నెర్రజేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్

రుయా ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న బయోవ్యర్థాలు



మంటలు అంటుకున్న బయోవ్యర్థాలు (ఫైల్)





పేరుకుపోయిన బయోవ్యర్థాలు

తిరుపతి తుడా : తిరుపతిలోని రుయా ఆస్పత్రి 1,100 బెడ్ల సామర్థ్యంతో పేదలకు వైద్య సేవలందిస్తోంది. ఇక్కడికి నిత్యం వందలాది మంది రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం పూర్తిగా పడకేసింది. ఆస్పత్రితో పాటు పరిసరాల్లో టన్నుల కొద్దీ వ్యర్థాలు డంపింగ్ చేశారు. రోజూ పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.55 లక్షలు వెచ్చిస్తోంది. ఇలా ఏడాదికి రూ.6.6 కోట్లు ఖర్చుపెడుతోంది. బాధ్యతలను ఒక కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించింది. నిబంధనల ప్రకారం ఆస్పత్రిలో 204 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించాల్సి ఉంది. వీరికి నెలకు రూ.13,800 చొప్పున వేతనాలు చెల్లించాలి. రోజువారీ ఎంతమంది కార్మికులు విధులకు వస్తున్నారు, పారిశుద్ధ్యం ఎలా ఉంది అన్న విషయాలను తనిఖీ చేసి ఆ ప్రకారం ఆ సంస్థకు నిధులు చెల్లించాల్సి ఉంది. ఈ పనులను సీఎస్ఆర్ఎంవో, ఆస్పత్రి అడ్మిన్ పర్యవేక్షించాలి. ఆపై రుయా సూపరింటెండెంట్ తనిఖీలు చేసి సర్టిఫై చేయాలి. రుయాలో ఈ తంతు ఎక్కడా జరగడం లేదనే విమర్శలున్నాయి. పై ముగ్గురూ సర్టిఫై చేసిన మార్కుల ఆధారంగా కాంట్రాక్ట్ సంస్థకు బిల్లులు మంజూరవుతాయి. మెరుగైన పారిశుద్ధ్యం అమలైతే 95 శాతానికి పైగా మార్కులు వేస్తే పూర్తి స్థాయిలో బిల్లు పెట్టుకునే వెసులుబాటు ఉంటుంది. పైన పేర్కొంటున్న అధికారులు తమ విధులు విస్మరించి నెలాఖరులో వచ్చే బిల్లులపై గుడ్డిగా సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలవారీ వేతన బిల్లుల్లో 10 శాతం తీసుకుని మంచి మార్కులు వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రమాదకరంగా బయోవేస్ట్

రోగులకు ఉపయోగించిన సిరంజి, సెలైన్ బాటిళ్లు, ఇంజెక్షన్లు, నీడిల్స్, కాటన్ వంటి బయో మెడికల్ వేస్టు టన్నులకొద్దీ ఆస్పత్రి ప్రాంగణంలో పడేశారు. ప్రతిరోజూ ఆయా వార్డుల్లో బయో మెడికల్ వేస్ట్‌ను సిగ్రిగేషన్ చేసి అత్యంత జాగ్రత్తగా తరలించి బర్న్ చేయాలి. ఇందుకోసం ప్రతినెలా రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఇక్కడ ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. ఆస్పత్రిలో ఏ మూలన చూసినా బయో వేస్ట్ కనిపిస్తోంది. ఒక్కోసారి రుయా ప్రాంగణంలోనే కాలుస్తున్నారు. దీనివల్ల ఎదురయ్యే అనర్థాలు ప్రమాదకరమని తెలిసినా పట్టించుకునేవారు కరువయ్యారు. సిగ్రిగేషన్ లేకుండానే సేకరించిన బయో వేస్ట్‌ను సాధారణ చెత్త తరహాలో ఆస్పత్రికి ప్రాంగణంలో డంపింగ్ చేస్తున్నారు.

ఎఫ్ఆర్ఎస్‌కి మస్కా

ఉద్యోగులు, సిబ్బందితో పారదర్శకంగా విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టమ్)ను తీసుకొచ్చింది. రుయాలోని పారిశుద్ధ్య నిర్వహణ కాంట్రాక్టర్ సంస్థ ఏకంగా ఎఫ్ఆర్ ఎస్కే మస్కా కొట్టిస్తున్నాడు. రుయాతో అగ్రిమెంట్ చేసుకున్న ప్రకారం 210 మందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి. గుట్టు చప్పుడు కాకుండా 120 మందితో విధులు నిర్వహిస్తూ 250 మంది వేతనాలను సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో కార్మికులపై పని భారం పెరుగుతోంది. జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా రూ.9 వేలు, సీనియర్లకు రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. అటెండెన్స్ ప్రకారం 250 మంది కార్మికులు ఎఫ్ఆర్ఎస్ వేయాల్సి ఉంది. ఇక్కడే కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధి తన మోసానికి పదును పెట్టాడు. ప్రతిరోజూ విధుల సమయాల్లో ఎఫ్ఆర్ఎస్ మాత్రమే వేయించేందుకు కొంతమందిని ఏర్పాటు చేయించాడు. వీరు రోజూ రెండుమార్లు ఎఫ్ఆర్ఎస్ వేసి వెళ్లిపోతుంటారు. వీరు ఎలాంటి పారిశుద్ధ్య నిర్వహణ చేయరు. ఇందుకోసం వారికి ప్రతినెలా రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ముట్టజెపుతున్నారు. ఇలా అక్రమంగా ఎఫ్ఆర్ఎస్ వేయించేందుకు సుమారు 90 మంది వరకు బయట వ్యక్తులు ఉన్నారనే విమర్శలు ఆస్పత్రి సిబ్బంది బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. రుయాలో ఇది వరకు పనిచేసిన సూపరింటెండెంట్ ఇలాంటి వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు పట్టించుకునే వారు లేకపోవడంతో ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. విధులకు సంబంధంలేని ఆ 90 మందితో ఎఫ్ఆర్ఎస్ వేయించి ప్రతినెలా వేతనాలను కాంట్రాక్టర్ తన జేబులో వేసేసుకుంటున్నాడు. ఇంత తతంగం జరుగుతున్నా తమ వాటా తమకు వస్తుండడంతో అధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చిన రోగులు మాత్రం పారిశుద్ధ్య సమస్య కారణంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా మరుగుదొడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. సకాలంలో వాటిని శుభ్రం చేయకపోవడంతో రోగులు, వారి సహాయకులు నానా అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, డీఎంఈ స్థాయిలో దృష్టి పెడితే గానీ ఇక్కడ వ్యవహారం చక్కపడేలా కనిపించడం లేదు.

వరుస అగ్ని ప్రమాదాలు

రుయా ప్రాంగణంలో ఐపీఎస్ వార్డుకు ఆనుకుని అలిపిరికి అత్యంత సమీపంలో టన్నుల కొద్దీ వ్యర్థాలు నిల్వ చేశారు. ఈ డంపింగ్‌లోనే బయో మెడికల్ వ్యర్థాలను పడేస్తున్నారు. ఇక్కడి నుంచి చెత్తను తరలించే ప్రక్రియను పూర్తిగా విస్మరించారు. దీంతో అక్కడ తరచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గడిచిన నెల రోజుల్లో మూడు పర్యాయాలు నిప్పు అంటుకుంది. భారీగా మంటలో వ్యాపించడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వార్డుల్లోకి పొగ చేరింది. ఊపిరాడక రోగులు అల్లాడిపోయారు. ఫైర్ ఇంజన్లు సకాలంలో వచ్చి మంటలను అదుపు చేశాయి. తరచూ అగ్నిప్రమాదం చోటుచేసుకుని పొగ వ్యాపించడం, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా చెత్తను డంపింగ్ చేయడంపై ఇటీవల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు రుయా తీరుపై కన్నెర్ర చేశారు. మరోసారి రుయాలో చెత్త డంపింగ్ చేసినా, బయో వ్యర్థాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎన్జీటీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అయినా అధికారుల్లో చలనం లేదు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు





ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, దేవిశ్రీ గురూజీ

తిరుమల: శ్రీవారిని గురువారం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ప్రవచనకర్త దేవిశ్రీ గురూజీ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు.

పరిశుభ్రతతో డెంగీ దూరం



డెంగీపై అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

చంద్రగిరి: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగీ మహమ్మారిని తరిమికొట్టవచ్చునని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ) వైద్యాధికారిణి కుసుమ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఏరియా ఆస్పత్రి నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక టవర్‌క్లాక్ వద్ద మానవ హారం ఏర్పాటుచేశారు. ఆమె మాట్లాడుతూ దోమకాటు ద్వారానే డెంగీ జ్వరం వస్తుందన్నారు. ఆ దోమలు పగలు మాత్రమే కుడతాయన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ రమణమ్మ, ఎంపీహెచ్ఈవో ఈశ్వరయ్య, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మకు సారె సమర్పణ పూర్వజన్మ సుకృతం

- అమ్మవారి జాతరకు 14 శతాబ్దాల చరిత్ర
- జాతర చరిత్ర చిన్న గంగమ్మ నుంచే ప్రారంభం
- గంగమ్మ వైభవ పునరుద్ధరణకు ప్రజలు నడుంబిగించారు
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



సారె తీసుకొస్తున్న ఎమ్మెల్యే భూమనకు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

తిరుపతి కల్చరల్ : శాసన సభ్యుడిగా గంగమ్మ తల్లి పాద పద్మాలకు సారె సమర్పించే భాగ్యం తనకు కలడం పూర్వ జన్మ సుకృతమని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన గురువారం పద్మావతిపురంలోని తన స్వగృహం నుంచి సారె తీసుకుని ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సారె సమర్పించే మహద్భాగ్యం కల్పించిన అమ్మవారికి శత సహస్ర పాదాభివందనాలు చేస్తున్నట్టు తెలిపారు. గంగమ్మ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే గంగమ్మ జాతర అంగరంగవైభవంగా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ప్రాశస్త్యం అంతా ఇంతా కాదని, అమ్మవారి జాతర 1,400 సంవత్సరాల నుంచి జరుగుతోందన్నారు. జానపద సంస్కృతి చిన్న గంగమ్మ ఆలయం నుంచే ప్రారంభమైందని వివరించారు. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పునాది తీసినప్పుడు పల్లవుల నాటి ఆనవాళ్లు ఉన్న రాళ్లు లభించాయని తెలిపారు. దీన్ని బట్టి అమ్మవారి ఆలయం ఎంత పురాతనమైందో తెలుస్తుందన్నారు. తిరుమల నంబి ప్రియ శిష్యుడు అనంతాళ్వార్ అమృత హస్తాలతో ప్రారంభమైన ఈ ఆలయం మళ్లీ పునర్నిర్మాణం కావడం మనందరి అదృష్టమని తెలిపారు. భారత దేశంలో సారె సమర్పించే సంప్రదాయం కూడా ఈ ఆలయం నుంచే ప్రారంభమైందన్నారు. వేంకటేశ్వర స్వామి వారు తన ప్రియమైన చెల్లెలుగా గంగమ్మకు జాతరలో సారె సమర్పించే సంప్రదాయం కొనసాగుతోందని తెలిపారు. తన చిన్నతనంలో నలభై, యాభై ఏళ్ల కిందట గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికంగా ఉండేదని, రాయలసీమ అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం పాల్గొనే వారని తెలిపారు. తర్వాత గంగమ్మ చరిత్ర తెలుసుకోలేక పోవడంతో జాతర ఉత్సవం మసకబారిన మాట వాస్తమన్నారు. గంగమ్మ వైభవాన్ని పునరుద్ధరించడానికి తిరుపతి పౌరులు నడుబిగించారన్నారు. గత రెండు, మూడేళ్లుగా గంగమ్మ జాతరను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 1843లో బ్రిటీష్ వారు హథీరాంజీ మఠం పాలక మండలికి అప్పగించిన 21 దేవాలయాల్లో గంగమ్మ దేవాలయం కూడా ఉండేదని తెలిపారు. పూర్తిగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉండేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. మళ్లీ పాలక మండలి ఏర్పడినప్పుడు బోర్డుకు హథీరాంజీ మఠం ఉపయోగించిన దేవాలయాల్లో గంగమ్మ ఆలయం లేదని, బహుశా జంతు బలి ఆచారంతో ఆగి ఉండేదేమోనని తెలిపారు. ఆ రోజు నుంచి వందల ఏళ్లుగా వైభవోపేతంగా జాతర జరుగుతోందని తెలిపారు. అత్యంత ప్రాచీనమైన, మహిమాన్విత, చరిత్ర కలిగిన గంగమ్మ జాతర మహోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములై తిరుపతి గంగజాతర ప్రాశస్తిని దిశ దశలా వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు.

● సారె ఊరేగింపు



గంగమ్మ ఆలయంలో భక్తుల సందడి



చిన్నారుల బండ వేషధారణ









కళాకారుల ప్రదర్శన



గంగమ్మ జాతరలో ఎస్‌కే బాబు, నాయకులు

బండవేషాలతో భక్తుల కేరింత



తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా రెండోరోజు గురువారం భక్తులు బండ వేషాలు ధరించి నగరంలో కేరింతలు కొట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు సందడి చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు కుటుంబ సమేతంగా ఆలయం వద్ద పొంగళ్లు పెట్టారు. అమ్మవారి మూలవిరాట్టుకు విశేష పూజలు చేశారు. జాతర రెండవ రోజున తాతయ్యగుంట గంగమ్మ బండవేషధారణలో భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు తోటి వేషం : తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా మూడో రోజు శుక్రవారం తోటి వేషాలతో గంగమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. శరీరానికి బొగ్గుపొడి రాసుకుని తెల్లనామం, కనుబొమలపై చుక్క బొట్లు పెట్టుకుంటారు. పిల్లలు మీసాలను కూడా పెట్టుకుంటారు. తలకు రిబ్బన్లు, నడుముకు వేపాకు ధరిస్తారు. పాత పొరకలు, చాట చేతపట్టుకుని ఎదురుపడిన వారిని తిన్నగా మొదుతూ ఊరేగుతారు. బూతు పాటలు పాడతారు. అనంతరం గంగమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారి పాదాల వద్ద వేపాకు, చాట, పొరకలు పడేసి బూతులు తిడుతూ కేరింతలతో సందడి చేస్తూ భక్తి పూర్వంగా మొక్కులు చెల్లించుకుంటారు.





క్లుప్తంగా

అరవింద ఆస్పత్రి సేవలు పేదలకు వరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తిరుపతి కల్చరల్: ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి సేవలు నిరుపేదలకు ఒక వరమని రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం తెలిపారు. రాస్ మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం రాస్ సేవా నిలయంలో గురువారం ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదన్నారు. అరవింద కంటి ఆస్పత్రి యాజమాన్యం దేశవ్యాప్తంగా నిరుపేదలకు సేవలు అందిస్తోందన్నారు. తమ మహిళా పొదుపు సంఘాల ద్వారా పేదల్లో అవగాహన కల్పించి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపే విధంగా తమ సంస్థ 40 ఏళ్లుగా కృషి చేస్తోందని తెలిపారు. డాక్టర్ ప్రఫుల్ల గాయత్రి మాట్లాడుతూ కంటిలోని కటకం అద్దం లాంటిదని తెలిపారు. దాన్ని శుభ్రం చేయకపోతే ఎండిన కొబ్బరి ముక్కలా తయారవుతుందన్నారు. సాధారణంగా 50 ఏళ్లు పైబడిన వారు కంటి పరీక్ష చేసుకోవాలని సూచించారు. వైద్యుడి సలహాలు పాటించి ఆ సమస్యను నివారించుకోవచ్చని వివరించారు. అనంతరం ఉచిత పరీక్షలు చేసి శస్త్ర చికిత్స నిమిత్తం 50 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు, ఎస్వీ అరవింద కంటి ఆస్పత్రి పీఆర్వో వాసుదేవరెడ్డి, సిబ్బంది నాగేశ్వర్, వాణి, భార్గవి, వనజ, కరుణాకర్, బాలాజీ, నాగరాజు, సత్యనారాయణ, రామానుజులు, మునిరాజ పాల్గొన్నారు.

నేడు తిరుపతి రూరల్ మండల సమావేశం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగే సమావేశానికి ఎంపీపీ వేముల యశోద అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి సమావేశం జరుగుతుందని, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు.

టీబీని తగ్గించేందుకే బీసీజీ టీకా

నగరి: టీబీ వ్యాధిని తగ్గించేందుకే బీసీజీ టీకా వేస్తున్నట్లు జిల్లా టీకా అధికారి, డాక్టర్ రవిరాజు తెలిపారు. గురువారం నగరి మున్సిపల్, రూరల్ మండల పరిధిలో బీసీజీ టీకా వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సచివాలయాల్లో ఏఎన్ఎంల ద్వారా ఈ టీకా వేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్ల పైబడి ఉండేవారికి, పొగ తాగేవారికి, టీబీ ఉండి నయమైన వారికి, బాడీ మాక్స్ ఇండెక్స్ తక్కువ ఉన్నవారికి, టీబీ, షుగర్ వ్యాధులు ఉన్నవారికి ఈ వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు. వ్యాక్సిన్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏవీ ఉండవన్నారు. వ్యాక్సిన్ వేసుకోదలచిన వారి అంగీకారం మేరకే వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. వారి వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎలాంటి సంకోచాలు లేకుండా టీకా వేసుకోవచ్చన్నారు. పుట్టిన బిడ్డకు ఆ రోజే ఈ టీకా వేయడం జరుగుతోందని అయినా పలువురికి టీబీ సంక్రమిస్తుండడంతో పెద్దలకు కూడా టీకా వేస్తే నిర్మూలించవచ్చని పరిశోధనల్లో తేలినందున బీసీజీ టీకా వేసే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

అదనం అనుకూలమే..!



ఎండను సైతం లెక్కచేయకుండా ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటర్లు (ఫైల్)

మండలం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పురుషులు	మహిళలు	ఇతరులు	శాతం
ఎర్రావారిపాళెం	22,886	19,298	9,675	9,603	0	84.32
చిన్నగొట్టిగల్లు	21188	18,938	9,142	9,796	0	89.38
పాకాల	44556	38,949	18,895	20,054	0	87.42
చంద్రగిరి	48464	41,185	19,824	21,360	1	84.98
తిరుపతిరూరల్	128792	92,791	45,050	47,727	14	72.05
తిరుపతి అర్బన్	23,287	17,056	8,232	8,810	14	73.24
రామచంద్రాపురం	25986	23,571	11,333	12,237	1	90.71
మొత్తం	3,15,159	2,51,788	1,22,171	1,29,587	30	79.39

- రెండు పార్టీల్లో ఎవరి ధీమా వారిదే
- పల్లెల్లో ఓటాభిషేకం
- 2014, 2019 ఎన్నికల్లో రెండుసార్లు వైఎస్సార్ సీపీదే విజయం
- ఈ సారి తమదే విజయం అంటున్న ఫ్యాను అభ్యర్థి

భాకరాపేట : ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల వివరాలపై స్పష్టత వచ్చింది. తుది గణాంకాలను కేంద్ర ఎన్నికల కమిషన్ మంగళవారం వెల్లడించింది. చంద్రగిరి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 79.89 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా వారు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం గమనార్హం. పెరిగిన అదనపు పోలింగ్ శాతం తమకు అనుకూలమని అధికార వైఎస్సార్ సీపీ ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకం వల్లే పోలింగ్ శాతం పెరిగిందని ప్రతిపక్ష టీడీపీ కూటమి భావిస్తోంది. ఇక్కడ 2014, 2019 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించారు. మూడో సారి కూడా ఫ్యాను స్పీడ్ పెరిగిందని మహిళల పోలింగ్‌ను బట్టి తెలుస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 7 మండలాల్లో 3,15,159 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో 2,51,788 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులకంటే మహిళలే ఎక్కువ మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం 79.89 శాతం పోలింగ్ నమోదైంది. అభ్యర్థుల భవితవ్యం జూన్ 4న తేలనుంది.

పల్లెల్లో ఓటాభిషేకం

చంద్రగిరి నియోజకవర్గంలో తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ మండలాలు తప్ప మిగిలిన గ్రామీణ మండలాల్లో భారీగా ఓటింగ్ జరిగింది. తిరుపతి రూరల్ మండలంలో 72.05, తిరుపతి అర్బన్ మండలం 73.24 శాతం ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా రామచంద్రాపురం మండలంలో 90.71 శాతం ఓట్లు పోలయ్యాయి.

ఈ సారి మాదే విజయం అంటున్న వైఎస్సార్‌సీపీ 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరుపున చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోటీ చేశారు. ఈ సారీ వైఎస్సార్ సీపీదే విజయమని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవలు, తుడా చైర్మన్‌గా చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారని పేర్కొంటున్నారు. అంతేగాక కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉండి చేసిన సేవలు, నిత్యావసర వస్తువులతోపాటు ఆనందయ్య మందు పంపిణీ, తుపానులోనూ ప్రజలకు తోడుగా ఉండి రాయలచెరువు కట్టపై శ్రమించడాన్ని ప్రజలు గమనించారని వెల్లడించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిస్తాయని చెబుతున్నారు.

ఎప్పుడూ లేనిది ఇప్పుడేంది

చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ ఎన్నికల సమయంలో ఘర్షణలు జరగలేదని, ఈ సారి ఓటమి భయంతో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని చిత్తూరు నుంచి గూండాలను తీసుకువచ్చి దాడులకు దిగాడని స్థానికులు చెబుతున్నారు. చెవిరెడ్డి కుటుంబం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు చేస్తోందని పేర్కొంటున్నారు. అంతేగాని ఏనాడూ గొడవలకు పురిగొల్పలేదని, అందువల్లే గడిచిన రెండు ఎన్నికల్లోనూ ప్రజలు చెవిరెడ్డి వెంట నడిచారని చెబుతున్నారు. ఈ సారి కూడా ప్రజలు చెవిరెడ్డి కుటుంబం వెంటే ఉన్నారని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.

ఆదివారం వారపు సంత రద్దు

చంద్రగిరి: చంద్రగిరిలో ఆదివారం నిర్వహించే వారపు సంతను రద్దు చేస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ మహేశ్వరయ్య, సర్పంచ్ రూప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా నెలకొన్న శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నలుగురికి మించి ఎక్కడా జనం గుమికూడరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే సంతను రద్దు చేసినట్టు వెల్లడించారు. వ్యాపారులు, కొనుగోలుదారులు, ప్రజలు ఎవరూ కూడా వారపు సంతకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం గురుదక్షిణామూర్తికి ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలురకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో ఎస్వీ నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

కాలువ ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్ నిర్మాణం



గాంధీపురం పంచాయతీలో కాలువను ఆక్రమించి నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్

- గాంధీపురంలో జోరుగా ఆక్రమణలు
- కాసుల మత్తులో రెవెన్యూ సిబ్బంది

తిరుపతి రూరల్ : అధికారులు ఎన్నికల బిజీలో ఉండడం కబ్జారాయుళ్లకు కలిసి వచ్చింది. కింది స్థాయి రెవెన్యూ సిబ్బందిని కాసుల మత్తులో నింపి అందినకాడికి ప్రభుత్వ భూములు, కాలువలను ఆక్రమించుకుంటున్నారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సర్వే నంబర్ 11లో కాలువను కబ్జా చేశారు.

తుమ్మలగుంట చెరువు నుంచి అవిలాల చెరువుకు అనుసంధానంగా ఈ కాలువ ఉంది. దాదాపు రూ.2 కోట్ల విలువైన ఈ కాలువ భూమిని కబ్జా చేసి ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి నుంచి మహిళా వర్సిటీకి వచ్చే 100 అడుగుల రోడ్డుకు అనుకుని ఉన్న ఈ విలువైన కాలువ భూమి లో రాత్రికి రాత్రే నాలుగు షాపులను నిర్మించారు. తెల్లవారుజామునకే సున్నం కొట్టి పాత షాపులుగా కలరింగ్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఈ కాలువ కబ్జాలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కాలువను ఆక్రమించి నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను తొలగించి, అవినీతి రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశుభ్రతతో డెంగీ దూరం



డెంగీపై అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

చంద్రగిరి: ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగీ మహమ్మారిని తరమికొట్టవచ్చునని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ) వైద్యాధికారిణి కుసుమ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఏరియా ఆస్పత్రి నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక టవర్‌క్లాక్ వద్ద మానవ హారం ఏర్పాటుచేశారు. ఆమె మాట్లాడుతూ దోమకాటు ద్వారానే డెంగీ జ్వరం వస్తుందన్నారు. ఆ దోమలు పగలు మాత్రమే కుడతాయన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ రమణమ్మ, ఎంపీహెచ్ఈవో ఈశ్వరయ్య, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు,

గంగమ్మకు సారె సమర్పణ పూర్వజన్మ సుకృతం

- అమ్మవారి జాతరకు 14 శతాబ్దాల చరిత్ర
- జాతర చరిత్ర చిన్న గంగమ్మ నుంచే ప్రారంభం
- గంగమ్మ వైభవ పునరుద్ధరణకు ప్రజలు నడుంబిగించారు
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



సారె తీసుకొస్తున్న ఎమ్మెల్యే భూమనకు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

తిరుపతి కల్చరల్ : శాసన సభ్యుడిగా గంగమ్మ తల్లి పాద పద్మాలకు సారె సమర్పించే భాగ్యం తనకు కలడం పూర్వ జన్మ సుకృతమని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన గురువారం పద్మావతిపురంలోని తన స్వగృహం నుంచి సారె తీసుకుని ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సారె సమర్పించే మహద్భాగ్యం కల్పించిన అమ్మవారికి శత సహస్ర పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. గంగమ్మ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే గంగమ్మ జాతర అంగరంగవైభవంగా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ప్రాశస్త్యం అంతా ఇంతా కాదని, అమ్మవారి జాతర 1,400 సంవత్సరాల నుంచి జరుగుతోందన్నారు. జానపద సంస్కృతి చిన్న గంగమ్మ ఆలయం నుంచే ప్రారంభమైందని వివరించారు. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పునాది తీసినప్పుడు పల్లవుల నాటి ఆనవాళ్లు ఉన్న రాళ్లు లభించాయని తెలిపారు. దీన్ని బట్టి అమ్మవారి ఆలయం ఎంత పురాతనమైందో తెలుస్తుందన్నారు. తిరుమల నంబి ప్రియ శిష్యుడు అనంతాళ్వార్ అమృత హస్తాలతో ప్రారంభమైన ఈ ఆలయం మళ్లీ పునర్నిర్మాణం కావడం మనందరి అదృష్టమని తెలిపారు. భారతదేశంలో సారె సమర్పించే సంప్రదాయం కూడా ఈ ఆలయం నుంచే ప్రారంభమైందన్నారు. వేంకటేశ్వరస్వామి వారు తన ప్రియమైన చెల్లెలుగా గంగమ్మకు జాతరలో సారె సమర్పించే సంప్రదాయం కొనసాగుతోందని తెలిపారు. తన చిన్నతనంలో నలభై, యాభై ఏళ్ల కిందట గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికంగా ఉండేదని, రాయలసీమ అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనం పాల్గొనే వారని తెలిపారు. తర్వాత గంగమ్మ చరిత్ర తెలుసుకోలేక పోవడంతో జాతర ఉత్సవం మసకబారిన మాట వాస్తవమన్నారు. గంగమ్మ వైభవాన్ని పునరుద్ధరించడానికి తిరుపతి పౌరులు నడుబిగించారన్నారు. గత రెండు, మూడేళ్లుగా గంగమ్మ జాతరను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 1843లో బ్రిటీష్ వారు హథీరాంజీ మఠం పాలక మండలికి అప్పగించిన 21 దేవాలయాల్లో గంగమ్మ దేవాలయం కూడా ఉండేదని తెలిపారు. పూర్తిగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉండేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. మళ్లీ పాలక మండలి ఏర్పడినప్పుడు బోర్డుకు హథీరాంజీ మఠం ఉపయోగించిన దేవాలయాల్లో గంగమ్మ ఆలయం లేదని, బహుశా జంతుబలి ఆచారంతో ఆగి ఉండేదేమోనని తెలిపారు. ఆ రోజు నుంచి వందల ఏళ్లుగా వైభవోపేతంగా జాతర జరుగుతోందని తెలిపారు. అత్యంత ప్రాచీనమైన, మహిమాన్విత, చరిత్ర కలిగిన గంగమ్మ జాతర మహోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములై తిరుపతి గంగజాతర ప్రాశస్తిని దిశదశలా వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు.

పొలంలోకి దూసుకెళ్లిన వ్యాన్

శ్రీరంగరాజపురం: పొలంలోకి వ్యాన్ దూసుకెళ్లిన సంఘటన మండలంలోని ముద్దుకుప్పం గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పళ్లిపట్టు నుంచి చిత్తూరుకు వస్తున్నా వ్యాన్ చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారి ముద్దుకుప్పం గ్రామం వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్నా విద్యుత్ స్తంభాన్ని ఢీకొని పొలంలోకి దూసుకువెళ్లింది. ఆ సమయానికి రోడ్డుపై ప్రయాణికులు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ రాజాకుళ్లాయప్ప మాట్లాడుతూ ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారులు యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభం మరమ్మతులు చేపట్టారు.

19న శ్రీకాళహస్తి మహత్యం గ్రంథావిష్కరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద శ్రీకాళహస్తి మహత్యం గ్రంథాన్ని ఆవిష్కరించనున్నట్లు సమితి గౌరవాధ్యక్షుడు సింగరాజు ప్రకాశం శాస్త్రి, అధ్యక్షుడు అట్ల పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కైకాలవారిసత్రంలో ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన ధూర్జటి కవి మునిమనమడు లింగరాజు కవి విరచిత తాళపత్ర లిఖిత పెద్ద కాళహస్తి మహత్యం గ్రంథ ఆవిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. భాషాభిమానులు, కవులు, రచయితలు, ప్రజలు పెద్దసంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

సారె ఊరేగింపు



గంగమ్మ ఆలయంలో భక్తుల సందడి



చిన్నారుల బండ వేషధారణ









బండవేషాలతో భక్తుల కేరింత

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా రెండోరోజు గురువారం భక్తులు బండ వేషాలు ధరించి నగరంలో కేరింతలు కొట్టారు. ఉదయం నుంచి రాత్రి వరకు సందడి చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు కుటుంబ సమేతంగా ఆలయం వద్ద పొంగళ్లు పెట్టారు. అమ్మవారి మూలవిరాట్టుకు విశేష పూజలు చేశారు. జాతర రెండవ రోజున తాతయ్యగుంట గంగమ్మ బండవేషధారణలో భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు తోటి వేషం : తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా మూడో రోజు శుక్రవారం తోటి వేషాలతో గంగమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. శరీరానికి బొగ్గుపొడి రాసుకుని తెల్లనామం, కనుబొమలపై చుక్క బొట్లు పెట్టుకుంటారు. పిల్లలు మీసాలను కూడా పెట్టుకుంటారు. తలకు రిబ్బన్లు, నడుముకు వేపాకు ధరిస్తారు. పాత పొరకలు, చాట చేతపట్టుకుని ఎదురుపడిన వారిని తిన్నగా మోదుతూ ఊరేగుతారు. బూతు పాటలు పాడతారు. అనంతరం గంగమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారి పాదాల వద్ద వేపాకు, చాట, పొరకలు పడేసి బూతులు తిడుతూ కేరింతలతో సందడి చేస్తూ భక్తి పూర్వంగా మొక్కులు చెల్లించుకుంటారు.







కళాకారుల ప్రదర్శన



గంగమ్మ జాతరలో ఎస్‌కే బాబు, నాయకులు